ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Gramst BHOOMI
Phone Editorial—72127
Office Sales Lines—72126

పెండ్లిండ్లకు లక్షణంగా వచ్చాయి
* చీరలు * పంచెలు
* వరింగులు * డెక్రెనమిడియల్స్
అపరూపమైన రంగులలో ఆకర్షణీయమైన డిజైనులలో
యస్. రంగారావన్న
[బనారస్ క్లాత్ షాప్]
జనరల్ బజార్ (అంబేద్కర్ విగ్రహం దగ్గరలో)
సికింద్రాబాద్ ఫోను: 78516
(B.A.P.)

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

Regd. No. H/SD-6.

పెండ్లి కుమార్తెలకు
హుందానిచ్చే అపురూపమైన
చీరెలు
* ధర్మవరం * బనారస్ * కంచి
* లక్నో * ఎంబ్రాయిడరీ * ప్రింటెడ్ కాటన్
బూల్ చంద్ అండ్ కో
అబిడ్స్ రోడ్ హైదరాబాద్. ఫోను 33283
(Khan & Sons)

సంపుటి : 15 సంచిక 161 • సికిందరాబాద్ 18—3—1974 సోమవారం • 4 పేజీలు : 14 పైసలు

ప్రాథమిక, సెకండరీ, కాలేజీ విద్యకు ప్రత్యేక డైరెక్టరేట్లు ఏర్పాటు చేసే యోచన

రాష్ట్రస్థాయి సదస్సులో ముఖ్యమంత్రి ప్రకటన

[ఆంధ్రభూమి ప్రతినిధి]
హైదరాబాద్, మార్చి 17

విద్యాశాఖ డైరెక్టరేటును విభజించి, ప్రాథమిక, సెకండరీ, కళాశాల విద్యకు ప్రత్యేక డైరెక్టరేట్లు ఏర్పాటుచేయడం అవసరమని ప్రభుత్వం భావిస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి జలగం వెంగళరావు నేడిక్కడ అన్నారు.

మూడు రోజుల పాటు జూబ్లీ హాళ్లలో జరిగిన రాష్ట్రస్థాయి విద్యా మహాసభ సమావేశోత్సవంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ పై విషయం చెప్పారు.

రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు.

పెరిగిన యాజమాన్యాలు నిర్వహిస్తున్న విద్యా సంస్థలో పటుత్వ గాంభీర్యం అవుతూండడం పట్ల ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. మారిన విద్యా విధాన్ని క్రమబద్ధం చేయగల్గుతుందని ఆయన అన్నారు.

విద్యాసంస్థల రాజకీయ ప్రచారకేంద్రాలుగా మారుతున్నాయని ఇది ఆరోగ్యకరమైన మార్పుకాదనీ ఆయన అన్నారు.

విద్య అన్ని స్థాయిలలోనూ తెలుగునే బోధనాభాషగా నిర్ణయించడం అవసరమనీ [illegible] ఉద్యోగాలకై [illegible] పడకుండా ఉండేటట్లు [illegible] చదువుకొనే అవకాశం అవుతుందా కొనసాగించడం అవసరమనీ ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయాల వ్యవహారాలలో విద్యార్థులకు పాలనాధికారం ఉండడం అవసరమేనని ఈ విషయాన్ని గురించి విశ్వవిద్యాలయాధికారులతోనూ విద్యార్థులతోనూ రేపు చర్చిస్తానని ఆయన చెప్పారు.

అంతకుపూర్వం విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రసంగిస్తూ జూన్‌లో జరిగే విధాన సభ సమావేశాలలో సమగ్రమైన విద్యా బిల్లును ప్రవేశపెడతామనీ ఇందుకై పంచాయతీరాజ్ కార్యదర్శి శ్రీ ఎమ్. వి. రాజగోపాల్ నాయకత్వంలో విద్యాధికులు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలకు ఒక సౌహార్ద సంధానాన్ని ఏర్పాటు చేస్తామని, ఆ సంఘం విద్యాసంబంధించిన అన్ని అంశాలూ పరిశీలించి బిల్లు రూపొందానికి తిరిగి రూపొందిస్తుందని చెప్పారు.

పాఠ్యగ్రంథాలకు గైడ్‌లు పనిచేయడాన్ని నిషేధించడం అవసరమని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన చెప్పారు.

విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎమ్. వి. రామచంద్రన్ వందన సమర్పణ చేశారు.

అమెరికన్ మాజీ సైనికాధికారుల ప్రతిరేకత

న్యూయార్క్, మార్చి 17 (పి.టి.ఐ)

దిగోగార్షియాలో అమెరికన్ నౌకాదళ సౌకర్యాల విస్తరణ పథకాలను అమెరికా రక్షణశాఖ మాజీ ఉన్నతాధికారులిద్దరు తీవ్రంగా వ్యతిరేకించారు. హిందూమహాసముద్రంలో ఆ కార్యక్రమాన్ని ఆమోదించవలదని పార్లమెంటుకు కూడా వారు విజ్ఞప్తిచేశారు.

నేటి నుండి అసెంబ్లీ సమావేశాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 17

ఆంధ్ర ప్రదేశ్ విధాన సభ సమావేశాలు రేపు పొద్దుపోయాక ప్రశ్నోత్తరాలతో జరిగే ఈ సమావేశాలలో వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆమోదింపజేయడం ప్రధాన బడ్జెట్‌ను వచ్చే జూన్‌లో ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది.

ఈ సమావేశాలలో పరోక్షపద్ధతిలో ఎన్నికలు కూడా జరుగుతాయి. ముల్కీ ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ దేనున్నది.

పారిశ్రామికాభివృద్ధిపై కేంద్ర ఆర్థికమంత్రి చవాన్ ఆశాభావం

కలకత్తా, మార్చి 17 (పి.టి.ఐ)

దేశమంతటా విద్యుత్‌పరిస్థితి నిర్మాణపడి, ఈ సంవత్సరం పారిశ్రామికాభివృద్ధి తగ్గుతుందనే ఆందోళన వచ్చినప్పటికీ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ ఆశాభావం ప్రకటించారు.

తూర్పు, ఈశాన్య రాష్ట్రాల యువపారిశ్రామికవేత్తలు నిర్వహించిన ఒక కార్యగోష్ఠికోసం పంపుకున్న సందేశంలో శ్రీ చవాన్ పై విషయం పేర్కొన్నారు.

ఏప్రిల్‌లో పదవీకాలం ముగిసే రాజ్యసభ సభ్యులగారవార్థరవిందు

న్యూఢిల్లీ, మార్చి 17 (పి.టి.ఐ)

వచ్చే నెలలో పదవీకాలం పూర్తవుతున్న రాజ్యసభ సభ్యులకు మిగతా సభ్యులు విందు చేశారు. ఏ పిటిలో మొత్తం 72 మంది సభ్యుల పదవీకాలం పూర్తవుతుంది. రాజ్యసభ చైర్మన్ శ్రీజి ఎస్ పాఠక్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆమెకు తివర్గ సహచరులు ఈ విందుకు హాజరైనారు.

జూనియర్ డాక్టర్ గడువు లోగా అసిస్టెంట్ సర్జన్ సభలు సాగనివ్వం

ఆరోగ్య శాఖ మంత్రి రాజమల్లు ఘెరావ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 17

సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టరు నేడు ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ కె. రాజమల్లును ఘెరావ్ చేసి అరగంటసేపు బంధించి రేపు ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ డి. రెడ్డి గారి వారిద్దరిలో ఎవరూ లేకుండా నేరుగా జూనియర్ డాక్టర్ల ప్రతినిధులతో చర్చలు జరుపుతానని హామీనివ్వ రాజీపడుతున్న తరుణంలో ఆయనను ముందుకు సాగనివ్వలేదు.

ఈ జూనియర్ డాక్టర్లే అంతకుముందు నినాదాలు చేస్తూ కుర్చీలతో శబ్దం చేస్తూ పూర్వకమైన బ్యాక్సులు కేకలతో గోల చేసి తెలంగాణా సివిల్ అసిస్టెంట్ సర్జన్ కన్వెన్షన్‌ను పొరబడం కాకుండా అడ్డుపడి వాయిదా వేయించారు.

కన్వెన్షన్ సభాస్థలమైన ఉస్మానియా మెడికల్ కాలేజి ఆవరణలో ఒకవైపు నలుగురు జూనియర్ డాక్టరు ఉన్న కొద్దిమంది [illegible] ఆమరణ నిరశనదీక్ష సాగిస్తూ ఉండగా ఈ ఉద్యమంపట్ల సంపూర్ణ వ్యతిరేకం చేసిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ మరో వైపు విందు వారగిస్తూ ఉత్సవాలు జరుపుకోవడం శోచనీయమని జూనియర్ డాక్టర్ల సంఘం ఆరోపించింది.

వినాదాలు వ్రాసి యున్న అట్టలు చేత పట్టి నిలబడియున్న జూనియర్ డాక్టరు ఈ సమావేశాన్ని ప్రారంభించవలసియున్న ఆరోగ్య వైద్యశాఖల మంత్రి శ్రీ రాజమల్లు, అధ్యక్షత వహించవలసియున్న ఆర్థిక శాఖామంత్రి శ్రీ మూకల రామచంద్రారెడ్డి, పరిచయించవలసియున్న ఆరోగ్య వైద్యశాఖల కార్యదర్శి శ్రీ పి. కె. బాబా ఆవరణలో ప్రవేశిస్తున్నప్పుడు "దాస్" "దాస్" అని నినాదాలు చేశారు.

ఆ తరువాత శ్రీ రాజమల్లు, శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ బాబా సభా వేదిక పైకి వెళుతున్నప్పుడు కూడా జూనియర్ డాక్టరు నినాదాలు చేశారు. కుర్చీలతో శబ్దం చేసారు. విపరీతంగా గోల చేశారు. వైద్య ఆరోగ్య శాఖల చెత్తెరుపుకూడా ఇదే పరిస్థితి ఎదురైంది.

ఉస్మానియా అన్న, తిసూపాలిటెండెంట్ ఈ కన్వెన్షన్ ఆహ్వాన సమితి అధ్యక్షుడూ అయిన డాక్టర్ ఎస్. రామచంద్రరావు చెప్పిన స్వాగతవాక్యాలు ఈ గోలలో వినిపించలేదు. సంఘం ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఏ. గోపాల్‌కృష్ణ మైక్

(మిగతా 2వ పేజీలో)

నేటినుండి ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యోగుల సమ్మె

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 17

ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యోగులు సుమారు ఐదువేల మంది తమ కోర్కెలపై ఒత్తిడి తీసుకువెడానికి రేపటి నుండి నిరవధిక సమ్మెకు నిర్ణయించినట్లు సిబ్బంది సంయుక్త కార్యాచరణ సంఘం ప్రకటించినది.

యూనివర్సిటీ ఎన్.జి.వోల సంఘం, ఉద్యోగుల సంఘం సభ్యులు సమ్మెలో పాల్గొంటారని ఎన్.జి.వోల సంఘాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇబ్రాహీమ్ వేరు విలేకరులతో చెప్పారు.

వేతనాల స్కేళ్ళ సవరణ, పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాలకు పెంచివేయడం ఉద్యోగుల కోర్కెలలో ముఖ్యమైనవి. సిబ్బంది కోర్కెల పట్ల యూనివర్సిటీ అధికారులు నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని ఎన్.జి.వోల సంఘం అధ్యక్షుడు శ్రీ ఇబ్రాహీమ్, పదవీ కార్యదర్శి శ్రీ సి. ఎల్. ఎస్. ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. ఎల్. నరసింహా చెప్పారు.

యూనివర్సిటీ ఉద్యోగుల కోర్కెల సాధన సంఘం జరిపిన పత్రికా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించినట్లు ప్రకటించినది.

ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెస్‌లో చేరడంపై సి.వి.కె. రావు విమర్శ

హైదరాబాద్, మార్చి 17 (పి.టి.ఐ)

రాష్ట్రంలోని 48 మంది ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెస్‌పార్టీలో చేరాలని నిశ్చయించుకొనడాన్ని ఖండించిన ఆయన శ్రీ సి. వి. కె. రావు విమర్శించారు.

గుజరాత్‌లో కాంగ్రెస్‌పార్టీ చేస్తున్నదేమిటో తెలుసుకోకుండా గుజరాతీయులు కాంగ్రెస్‌లో చేరే సభ్యులు విస్మరించరాదని ఆయన హెచ్చరించారు.

ప్రతిపక్షపార్టీలనుండి సభ్యులను చీలిచేయడం ద్వారా బలాన్ని పెంచుకొనదలచుకున్నట్లయితే కాంగ్రెస్‌పార్టీ నిగ్రహపడాల్సి ఉంటుందన్నారాయన.

కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తూ ప్రజలతమను ఎన్నుకొనగా ఆ సభ్యులు ప్రజల ఆశలను వమ్ముచేసి కాంగ్రెస్‌పార్టీలో చేరడం ప్రజాస్వామ్యాన్ని కించపరచడమేనని వారతమ సభ్యత్వాలకు రాజీనామాచేసి కాంగ్రెస్‌పార్టీ మద్దతుతో పరాల ఎన్నికకు వెళ్లవలసి వస్తుందని ఆయన అన్నారు.

ఘాసంస్కరణల అమలుకు ప్రత్యేక సిబ్బంది ఆవశ్యకత

హైదరాబాద్, మార్చి 17 (ఎ.ఎన్.ఎన్)

రాష్ట్రంలో భూసంస్కరణల చట్టాన్ని అమలు పరచడానికై దాదాపు రెండువందల డిప్యూటీ తహసీల్దార్లను ఏర్పరచవలసి ఉంటుందని రెవిన్యూ శాఖ అంతకు తక్కువ హోదాకల రెవిన్యూ సిబ్బందిని నియమించవలసి ఉంటుందని తలస్తున్నది.

ఐదవ పంచవర్ష కాలంలో సిబ్బందిపై జరిగే అదనపు వ్యయాన్ని భరించడానికై మూడు కోట్ల 27 లక్షల రూపాయలు కేటాయించారు. ఈ నిధులను భూసంస్కరణల అమలుకై వినియోగిస్తారు.

గుజరాత్ అసెంబ్లీ రద్దుపై ప్రధానికి మొరార్జీ కృతజ్ఞత

అహ్మదాబాద్, మార్చి 17 (పి.టి.ఐ)

గుజరాత్ రాష్ట్ర విధాన సభను రద్దు చేయాలని సర్వత్రా కాంక్షించిన ప్రజల కోర్కెను ఆమోదించినందుకు వ్యవస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి పంపిన ఒక టెలిగ్రామ్‌లో కృతజ్ఞత వ్యక్తం చేశారు.

నిన్న ఉదయం 8.30 గంటలకు తాను నిరాహారదీక్ష విరమించినట్లుగూడా ఆయన పేర్కొన్నారు.

శ్రీ మొరార్జీ దేశాయ్, ఒక ప్రకటన [illegible] ఉద్యమం [illegible] పనిచేసి, ముఖ్యంగా విద్యార్థులకు అభినందించారు. ఈవిజయంవల్లచేయాలే రాజకీయ పయోజనాలేమీ ఉండవని అశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గుజరాత్‌లో తిరిగి ప్రశాంత పరిస్థితి

కాలేజీలు, పాఠశాలలు నేడు పునః ప్రారంభం

అహ్మదాబాద్, మార్చి 17 పి.టి.ఐ

గుజరాత్‌లో రెండు నెలల తరువాత నేడు తిరిగి శాంతి నెలకొన్నది. రాష్ట్రంలోని విద్యా సంస్థలన్నీటిని కేంద్ర తిరిగి తెరుచుకున్నాయి.

మూడు రోజుల క్రితం ఆంతరంగిక భద్రతాదళాల్ని పంపించిన మరుగు అనేనిమిత్తం నాయకులు ఇద్దరు తమ్మునిసు కార్యకర్తలు. ఇద్దరు విద్యార్థి నాయకులను హింసా దర్శనాలు మినహా ఇతర ఆరోపణల కింద అరెస్టయిన వారి నందరినీ విడుదల చేయాలని ఆదేశించారు కార్యకర్తలు వారికేసినట్టు గవర్నర్ నిలిపారు శ్రీ హెచ్. సి. సరీన్ పత్రికలందు మిగతా కేసులు మంచి చెప్పలను పరిశీలించి తగు నిర్ణయం గైకొంటామని ఆయన చెప్పారు.

ఆందోళన సాగిన ఈరెండు నెలల కాలంలో విద్యార్థుల చదువు కుంటుపడింది. కాబట్టి వారి విద్యా సంవత్సరం దెబ్బతినకుండా చూడడానికి అవసరమైన అన్ని చర్యలు గత్యంతరాలని రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు సమావేశంలో నిర్ణయించారు.

గోధ్రా నుండి పాఠశాలలు, కాలేజీలకు కళ్ళాలని విద్యార్థులకు పవనిర్మాణ సమితి విజ్ఞప్తి చేసింది.

వెయ్యి లీటర్ల కిరోసిన్ నిల్వచేసినందుకు అరెస్టు

భద్రాచలం, మార్చి 17 (పి.టి.ఐ)

వెయ్యి లీటర్ల కిరోసిన్‌ను అక్రమంగా నిల్వచేసినందుకుగాను ఇక్కడ ఒకవ్యక్తిని పోలీసులు నిన్న సాయంత్రం అరెస్టు చేశారు. నిందితుని నేడు [illegible] కస్టడీకి పంపారు.

ఇక్కడ ఒక దుకాణదారు బ్యాకాంన్న అరికట్టడానికై పోలీసులు దాడులు సాగిస్తున్నారు.

ఘటకేశ్వర్ వద్ద లారీ, బస్సు ఢీకొనగా ఇద్దరి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 17

ఘటకేశ్వర్ వద్ద నిన్న సాయంత్రం ఒక లారీ, ఒక బస్సును ఒక మితిమీరిన లారీ ఢీకొనగా కుంభవించిన ప్రమాదంలో ఇద్దరు మరణించారు. మరి 18 మందికి గాయాలయ్యాయి.

జూలై 1 దాకా క్రూడ్ ఆయిల్ ధర స్థిరంగా ఉంచాలని నిర్ణయం

చమురు ఉత్పత్తిచేసే 12 దేశాల సమావేశం తీర్మానంపై ఇరాన్ మంత్రి వివరణ

వియన్నా, మార్చి 17 (యు.పి.ఐ)

క్రూడ్ ఆయిల్ ప్రస్తుత ధరలు జూలై 1 దాకా మారకుండా స్థిరంగా ఉంచాలని ఇరాన్ విదేశాంగమంత్రి జంషీద్ ఆమోజెగర్ నేడిక్కడ అన్నారు.

మూడుమాసాలదాకా ధరలలో హెచ్చింపు లేదని తగ్గింపులేని ఉండదని ఆయన అన్నారు.

పెట్రోలియం ఎగుమతిదేశాల 12 దేశాల సమావేశంలో ఈనిర్ణయం జరిగినట్లు ఇరాన్ మంత్రి తెలిపారు. ఈ 12దేశాలు కలసి మొత్తం చమురులో రకాలాం ఉత్పత్తి చేస్తాయి.

పరిశ్రమల ప్రయోజనాన్ని అరికట్టడానికి 12శాతం ధర హెచ్చిస్తూ ఆయిల్ లోగడ గైకొన్న నిర్ణయం సహేతుకమైనదేనని ఆయన అన్నారు.

చమురు దిగుమతి చేసుకొనే దేశాల సుస్థిరాభివృద్ధికి ధర హెచ్చింపక కూడదని నిర్ణయించుకున్నామని అయితే పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల విషయంలో చెరిగిపోతున్న ప్రయోజనాన్ని అరికట్టాలని లేనటయితే చమురు ధర తిరిగ గణనీయ ఇరాన్ మంత్రి అన్నారు.

ప్రయోజనం గురించి వివరిస్తూ గత వారం జరిగిన కిరోసిన్ ధర్మ కు 5.11 డాలర్లు చెలించాలనీ తర్వాత 6.46 డాలరు కూడా చెల్లించాలనీ ఇక ఇప్పుడు వెయ్యి డాలరు కాగలదని చక్కగా ఉత్పత్తిదారులు అంచనా వస్తారని అయన అన్నారు.

నేపాల్ రాజు భవనం వద్ద ప్రేలుడు: ఇద్దరి మృతి

కాఠ్మాండు, మార్చి 17 (రాయిటర్)

నేపాల్ రాజు వీరేంద్ర తన ప్రభుత్వాధికారులతో చర్చిస్తున్న చోటికి దగ్గరగా చిక్కిన పరిస్థితులలో ఒక గ్రనేడ్ పేలి ఇద్దరు మరణించారు. 67 మంది గాయపడ్డారు.

28 సంవత్సరాల రాజు వీరేంద్ర తన అధికారులతో అభివృద్ధి పథకాలను గురించి చర్చిస్తున్న గదికి కొంత దూరంలో గల దూరంలో ఈ పేలుడు సంభవించగా దవి పేలాలు వారా సంస్థ తెలియజేసింది.

గాయపడిన వారిలో రాజు పరివారం వారుగానీ ప్రభుత్వాధికారులుగానీ లేరు గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు. పేలుడు సంభవన సందర్భంగా కుదురుగిరి అరెస్టు చేశారు.

(తొలిపుట 2వ పేజీలో)

తిరుచిరపల్లి వద్ద రైలుమార్గంపై రైల్వే సిబ్బంది బైఠాయింపు

పెయిన్ల రాకపోకలకు అంతరాయం

మద్రాసు, మార్చి 17 (పిటిఐ)

తిరుచిరపల్లి సమీపంలో రైల్వే ఉద్యోగులు రైలుమార్గంపై బైఠాయింపు సమ్మె చేయడంతో మద్రాసు ఎగ్మోర్-మదురై మీటర్‌గేజ్ సెక్షన్‌లో రైళ్ళ రాకపోకలకు నేడు అంతరాయం కలిగింది.

జనతా ఎక్స్‌ప్రెస్ మద్రాసు ఎక్స్‌ప్రెస్‌ను తిరుచిరపల్లి సమీపంలో 8 గంటలు నేడు నిలిపివేశారు.

లోకోషెడ్ సిబ్బందికి మూక ఉమ్మడిగా మద్దతునిస్తూ తీర్మానం, సాయంత్రానికి రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయని అధికారులు తెలిపారు.

బీహార్ కాల్పులలో మృతుల సంఖ్య ఐదుకు పెరుగుదల

పాట్నా, మార్చి 17 (పి.టి.ఐ)

ఔరంగాబాద్‌లో రెండు విద్యార్థులకు తలపడడం అనేదానిపై పోలీసు కాల్పులలో నిన్న ఐదుగురు ఆదివాసీ కాల్పులలో మృతిచెందినవారి సంఖ్య ఐదుకు పెరిగినది.

ఈ కాల్పులలో గాయపడిన 16మందిని ఆస్పత్రిలో చేర్చినట్లు. వీరిలో నలుగురు ఆస్పత్రిలో మృతిచెందటంతో ఈ మొత్తం మృతులసంఖ్య ఐదుకు పెరిగినట్లు ఇక్కడకు అందిన అధికార సమాచారం తెలుపుతున్నది.

కొత్తూరు గ్రామంలో అగ్నిప్రమాదం: 50ఇళ్ళు దగ్ధం

కొత్తూరు, మార్చి 17 (పిటిఐ)

కొత్తూరు తాలూకాలోని పాపకలు సమీపంలో గల కొత్తూరు గ్రామంలో నిన్న రాత్రి అగ్నిప్రమాదం సంభవించి 50 గృహాలు దగ్ధమయ్యాయి.

అయితే ఈ అగ్నిప్రమాదంలో ఎవరూ గాయపడలేదు.

కార్మిక ఉద్యమాలలో రాజకీయాలు కూడదని రాష్ట్ర గవర్నర్ సలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
పిడుగురాళ్ళ, మార్చి 17

కార్మిక ఉద్యమాలలో రాజకీయాలను ప్రవేశపెట్టవద్దని మావాలని గవర్నర్ అంచూరి భయిదేశాయి నేడు కోరారు.

సాయకాపుల కళాశాలలో సమ్మెలకు స్వస్తి అనే అంశంపై గోష్ఠికి గవర్నర్ వారు తోడ్పడ్డారు. సమ్మెలు లాయి విలాసాలకు జేసేసి కావని దేశం బాగా వలసిలగే ఎదుగుతుందని ఆయన అన్నారు.

దేశ ఐక్యతకు దృష్ట్యా సమ్మెలను లాకౌటును మానివేయాలని గవర్నర్ తమ ప్రసంగంలో కోరారు.

రెండు రంగాలపై జరిగిన ఈ గోష్ఠిని ఉస్మానియా విశ్వవిద్యాలయ న్యాయశాస్త్ర విభాగం ఏర్పాటు చేసింది. ఈ గోష్ఠికి పై కోర్టు జడ్జీలు అధ్యక్షులు పరిశ్రమల యజమానులు ఉద్యోగుల ప్రతినిధులు హాజరయ్యారు.

పారిశ్రామిక వివాదాలను సంప్రదింపులు ద్వారా, మధ్యవర్తి తీర్పు ద్వారా పరిష్కరించవచ్చని న్యాయసాధనాలకు విశ్వసించవలసి కూడా ఎక్కువ సమయం వృథా అవుతుందని, కార్మిక వివాదాలలో పటుత్వం తగ్గుతుగా శోక్యం కల్పించుకొనడం మంచిదికాదని గవర్నర్ సూచించారు.

కార్మికులకు సమ్మెచేసే హక్కు కలదని సమాజం గుర్తించినదని, తమకు పని చేసే హక్కు కలదని కార్మికులు అడిగే సమయం ఇప్పుడు ఆసన్నమైనదని పరిశ్రమల యజమానులు కార్మికులను సమాన భాగస్వాములుగా గుర్తించాలని గవర్నర్ కోరారు.

ఈ గోష్ఠికి పరిశ్రమల మంత్రి పి. జనార్దన్ రెడ్డి అధ్యక్షత వహించారు. సమ్మెలకు స్వర్ణయుగంగా స్వస్తి చెప్పాలని ఆయన కోరారు.

కార్మిక వ్యవహారాలలో రాజకీయవాదులు జోక్యం కలిగించుకొనరాదనీ కార్మిక ఉద్యమాలలో రాజకీయాలను ప్రవేశపెట్టడం ఆరోగ్యప్రదం కాదని పరిశ్రమల మంత్రి అన్నారు.

ఆదాయం తగ్గుతుంటే పెరుగుతున్నదని ఉత్పత్తి తగ్గుతూ పోగవలసిన తరుణంలో పరిశ్రమలకు పెట్టుబడులు పెరిగి పరిశ్రమకు దాంతయవ్వని మంత్రి బసిరెడ్డి అన్నారు.

ఉత్పత్తి తగ్గడంవల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుందని విడుదల్యగం విస్తృతమవుతుందని, ఉత్పత్తిని పెంచడానికి అన్ని వర్గాలు కృషిచేయాలని బసిరెడ్డి కోరారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఎన్. నరోత్తమరెడ్డి ప్రసంగిస్తూ, కార్మిక వ్యవహారాలలో రాజకీయ జోక్యం లేకపోతే, కార్మిక వివాదాలను అన్నిటినీ మధ్యవర్తి తీర్పుద్వారా సత్వరంగా పరిష్కరించవచ్చని అభిప్రాయపడినారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈసంవత్సరం కార్మిక శాసనాలపై పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులను ప్రవేశపెట్టనదని వచ్చే సంవత్సరం మరికొన్ని పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రవేశపెట్టనున్నదని నరోత్తమరెడ్డి చెప్పారు.

లాలాగూడ కళాశాల (హార్నింగ్ సెషన్) ప్రిన్సిపాల్ టి. ఎస్. అనంతనారాయణ స్వాగతం చెప్పారు.

జూబ్లీహిల్స్‌లో యువకుని శవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 17

శిరస్సు లేకుండా ఉన్న ఒక యువకుని శరీరం నిన్న జూబ్లీహిల్స్‌లో బండిమధ్య కనబడింది.

కుళ్ళిన ఈశరీరం పొదంనుండి మొదలు వరకు నాలుగు అడుగుల నాలుగు అంగుళాల పొడవు ఉన్నది. ఒక బండిమనిషి మృతదేహాన్ని గమనించి అధికారులకు తెలియజేసారు.

కుక్కలు ఈశరీరాన్ని కొంతవరకు తినివేసి దగరలో ఉన్న ఒక గుహనుండి బండిలబాటకు తుడ్చుకు వచ్చాయని తెలిసింది. గుహలో బ్రౌన్ కలర్ జుబ్బా, ప్యాంటు బయటపడినట్లు, ఈ వివరాలు సంపూర్ణ [illegible] సేకరించి రాయడ ఉన్నాయి.

ఈ యువకుడు కొద్దిరోజుల క్రితం హత్య చేయబడినాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ కోసం పంపించారు.

ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెస్‌లో చేరడంపై సి.వి.కె. రావు విమర్శ

హైదరాబాద్, మార్చి 17 (పి.టి.ఐ)

రాష్ట్రంలోని 48 మంది ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెస్‌పార్టీలో చేరాలని నిశ్చయించుకొనడాన్ని ఖండించిన ఆయన శ్రీ సి. వి. కె. రావు విమర్శించారు.

గుజరాత్‌లో కాంగ్రెస్‌పార్టీ చేస్తున్నదేమిటో తెలుసుకోకుండా గుజరాతీయులు కాంగ్రెస్‌లో చేరే సభ్యులు విస్మరించరాదని ఆయన హెచ్చరించారు.

ప్రతిపక్షపార్టీలనుండి సభ్యులను చీలిచేయడం ద్వారా బలాన్ని పెంచుకొనదలచుకున్నట్లయితే కాంగ్రెస్‌పార్టీ నిగ్రహపడాల్సి ఉంటుందన్నారాయన.

కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తూ ప్రజలతమను ఎన్నుకొనగా ఆ సభ్యులు ప్రజల ఆశలను వమ్ముచేసి కాంగ్రెస్‌పార్టీలో చేరడం ప్రజాస్వామ్యాన్ని కించపరచడమేనని వారతమ సభ్యత్వాలకు రాజీనామాచేసి కాంగ్రెస్‌పార్టీ మద్దతుతో పరాల ఎన్నికకు వెళ్లవలసి వస్తుందని ఆయన అన్నారు.

వరంగల్, కాకినాడ మెడికల్ కాలేజీలకు గుర్తింపు రద్దు

బరోడా, మార్చి 17 (పి.టి.ఐ)

దేశంలోని రెండు మెడికల్ కాలేజీలు బాలా హత్యల ముప్పులో విద్యార్థుల నుండి విరాళాలు స్వీకరించడం విద్యా ప్రమాణాలలో బాలా తక్కువ స్థాయిలో ఉన్నందువల్ల వాటికి సరిగ్గాన రద్దుచేయాలని మెడికల్ కౌన్సిల్ ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో నిర్ణయించింది.

ఈవిషయాన్ని కౌన్సిల్ కార్యదర్శి డాక్టర్ జి. కె. రాయ్‌చౌధురి నేడు పత్రికావ్రతినిధుల సమావేశంలో చెప్పారు.

పరిగణన రద్దయిన తొమ్మిది మెడికల్ కాలేజీలలో రాష్ట్రంలో కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజ, వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీ ఉన్నాయి.

ఇవేకాక ఈ కాలేజీలు ఇచ్చే ఎమ్.బి.బి.ఎస్. డిగ్రీలు దేశంలోగాని, విదేశాలలోగాని వైద్యవృత్తి కొనసాగించడానికిగాని ఉద్యోగాలలో నియోగానికిగాని పనికిరావని అయన చెప్పారు.

కలుషితాహారంవల్ల 24 మందికి అస్వస్థత

పూనా, మార్చి 17 (పి.టి.ఐ)

కలుషితాహారం తినడంవల్ల కొనాంగ్ అస్వస్థులైన 24 మంది స్థానికులు నేడు ఇక్కడ ఆస్పత్రిలో చేర్చారు. అందరిపరిస్థితి నిలకడగా ఉన్నదని వైద్యులు తెలిపారు.

నిన్న రాత్రి తిన్న పదార్థాలు కలుషితమైనవి అని పోలీసులు చెప్పారు.

అహమదాబాద్ అగ్ని ప్రమాదంలో 1500 పత్తి బేళ్లు దగ్ధం

అహమదాబాద్, మార్చి 17 (పి.టి.ఐ)

అహమదాబాద్‌లో నిన్న సంభవించిన అగ్ని ప్రమాదంలో 1500 పత్తి బేళ్లు దగ్ధమైనట్లు తెలుస్తున్నది. ఇవి సుమారు 1500 బేళ్ళ పత్తి దగ్ధమైనట్లు అంచనా వేస్తున్నారు. అగ్ని ప్రమాదానికి కారణం తెలియరాలేదు.

నేడు బీహార్ అసెంబ్లీ ఘెరావ్ కుసన్నాహాలు

పాట్నా, మార్చి 17 (పి.టి.ఐ)

రేపు బీహార్ రాష్ట్ర విధాన సభను ఘెరావ్ చేసే కార్యక్రమంలో పాల్గొనడానికి బీహార్‌లోని పలు ప్రాంతాల నుండి వేల సంఖ్యలో విద్యార్థులు నేడిక్కడికి వచ్చారు.

నేడు సాయంత్రం తూడా రాష్ట్రంలోనూ, పట్నాలోనూ తండోపతండాలుగా విద్యార్థులు ఇక్కడికి చేరుకుంటూనే ఉన్నారు.

బీహార్‌లోని కమ్యూనిస్టేతర విద్యార్థి సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ధరల పెరుగుదల, అవినీతి, నిరుద్యోగానికు వ్యతిరేకంగా ఈ ఘెరావ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నది.

ఇదిలా ఉండగా మితవాదపక్షాలవారు సంయుక్త ప్రతిపక్ష కాంగ్రెస్, జనసంఘం, ఎస్.ఎస్.పి సభ్యులు రేపు బంద్ సమావేశం పాటించ కానున్నారనీ, ఆందోళనలు జరిపిస్

ఎ. ఐ. టి. యు. సి. అధ్వర్యాన రైల్వే సిబ్బంది కొత్త సమాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 17 (పి.టి.ఐ.)

ఎ.ఐ.టి.యు.సి. అధ్వర్యానగల రైల్వే కార్మిక సంఘాలు "భారత రైల్వేకార్మికుల సమాఖ్య" అనే పేరుతో ఒకనూతన సమాఖ్యను నెలకొల్పాయి.

ఐ.ఎన్.టి.యు.సి. అధ్వర్యాన భారత రైల్వే సిబ్బంది జాతీయ సమాఖ్య, సౌత్ ఈస్టర్న్ రైల్వే అధ్వర్యాన అఖిల భారత రైల్వే సిబ్బంది సమాఖ్య ఇప్పటికే ఉన్నాయి.

నూతన సమాఖ్య అధ్యక్షుడిగా పముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే ఎన్నికైనారు. రైల్వే సిబ్బంది ఆరు ఉమ్మడి కోర్కెల విషయంలో ఏ ప్రిల్ 10 లోగా తమతో చర్చలు జరిపి పరిష్కరించకపోతే రైల్వే మంత్రిత్వశాఖకు అల్టిమేటమ్ ఇచ్చామని శ్రీ డాంగే పత్రికా విలేకరులతో చెప్పారు. అలా జరగని పక్షంలో తమ సమాఖ్యకు చెందిన సుమారు 2 లక్షల 25 వేల మంది రైల్వే కార్మికులు తమ కోర్కెల సాధనకై దేశవ్యాపంగా సమ్మె ప్రారంభిస్తారని అందులో తెలియజేసినట్లు ఆయన చెప్పారు.

సాధారణ సమ్మెను సాధ్యమైనంతవరకు తప్పించడానికే తమ సమాఖ్య యత్నిస్తుందని ఆయన అన్నారు. అయితే సమ్మె జరిగినా జాతీయ ఆర్థిక వ్యవస్థకు అవసరమైన ఉక్కు, బొగ్గుల రవాణాకు మాత్రం అంతరాయం లేకుండా చూడటానికి తమ సమాఖ్య బాగా ప్రాధాన్యత నిస్తుందని ఆయన అన్నారు.

బలహీనవర్గాలకు రక్షణ కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

సికిందరాబాద్, మార్చి 17

బలహీనవర్గాల వారిపై అడపాదడపా సాగుతున్న అత్యాచారాలను అంతం చేయడానికై సమర్థవంతమైన చర్యలు గైకొనవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును కోరుతూ ఇటీవల గుంతకల్లులో జరిగిన జిల్లాస్థాయి సేవా సదస్సు సర్వసభ్య సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

ఈ మేరకు ముఖ్యమంత్రివద్దకు ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని సమావేశంలో నిర్ణయం గైకొన్నారు.

వాల్మీకిబోయ, సేవా సంస్థీయులను షెడ్యూల్డు కులాల జాబితాలో చేర్చాలని పటిష్టాన్ని కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు.

త్వరలో ముఖ్యమంత్రివద్దకు వెళ్ళడానికిగాను 9మంది ప్రతినిధులను ఈ కార్యవర్గం ఎంపిక చేసింది. శాసన సభ్యుల సంతకాలతో కూడిన ఒకవిజ్ఞాపనపత్రాన్ని ఈకార్యవర్గం ముఖ్యమంత్రికి సమర్పిస్తుంది.

ఈ లక్ష్య సాధనకై అవసరమైతే సత్యాగ్రహం కూడా చేయ సంకల్పించినట్టు సదస్సు తెలంగాణా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. గురుమూర్తి నేడొక ప్రకటనలో తెలిపారు.

శ్రీ ఎం. శేషన్న సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ కె. సాయన్న తదితరులు ప్రసంగించారు.

కావలెను

ఒక కేబుల్ ఫ్యాక్టరికి అనుభవజ్ఞులైన ఎలక్ట్రీషియన్లు మరియు వైర్‌మెన్‌లు కావలెను. భారత పూర్వకంగా రేష్మా కేబుల్ ఇండస్ట్రీస్, బైరంతాబాద్, హైదరాబాదు వారికి దరఖాస్తు చేయండి.

(A.A.)

కేంద్ర ప్రభుత్వ సిబ్బంది కరువు భత్యం హెచ్చింపు

న్యూఢిల్లీ, మార్చి 17 (పి.టి.ఐ.)

కొత్త వేతనాల స్కేళ్ళలో నెలకు 9 వందల రూపాయలలోపు వేతనం వచ్చే, రెండు, మూడు, నాలుగవ తరగతి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువు భత్యం హెచ్చిస్తూ ఉత్తర్వులు జారీచేసారు. ఈ హెచ్చింపు 1974 జనవరి ఒకటవ తేదీ నుండి అమలులోకి వస్తుంది. కార్మికశాఖ జీవన వ్యయసూచీ డిసెంబర్‌లో 261 పాయింట్లు దాటినందువల్ల కరవుభత్యం పెంచారు.

సిబ్బందికి కరవుభత్యం పెంచడం వల్ల 1973-74 సంవత్సరాలలో ప్రభుత్వానికి అదనంగా 8 కోట్ల 9 లక్షల రూపాయలు ఖర్చుకాగలదని ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ నిన్న లోక్‌సభలో చెప్పారు.

లక్ష్యసాధనలో జాతీయం చేసిన బ్యాంకుల వైఫల్యం

మొహసిన్ దారియా అభిప్రాయం

న్యూఢిల్లీ మార్చి 17 (పి.టి.ఐ.)

బ్యాంకింగ్ పరిశ్రమను ఏలక్ష్యంతో జాతీయం చేసారో ఆలక్ష్యంవల్లనెరవేరుతున్నదని, పథకాశాఖ సహాయ మంత్రి శ్రీ మొహసిన్ దారియా అన్నారు.

ఐదవ, పథకాలలో చిన్న తరహా పరిశ్రమలపాత అన్న అంశంపై ఏర్పాటు చేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ దారియా పై విధంగా అన్నారు. దేశంలో సామాజిక ఆర్థిక మార్పులలో సమర్థవంతమైన పాత్ర నిర్వహించే నిమిత్తం బ్యాంకులను జాతీయం చేయాలని పట్టుపట్టిన వారిలో నేనూ ఒకడినని శ్రీ దారియా అన్నారు.

ఐదుంపల మందికి ఉద్యోగాలు కల్పించే కార్యక్రమానికి బ్యాంకులనుండి తగినంత ఆర్థిక సహాయం లభిస్తుందని భావించారని ఆయన అన్నారు అయితే కొన్ని సందర్భాలను మినహాయిస్తే పై విషయంలో ఈ బ్యాంకులపాత బాలావిదారం కల్గించినదని ఆయన అన్నారు.

ఈ విషయాన్ని గురించి తాను ఆర్థిక మంత్రితో చర్చించానని ఆయన అన్నారు

ఐదవ ప్రణాళికకాలంలో చిన్నతరహా పరిశ్రమలరంగంలో 2వేల యూనిట్లు నెలకొల్పాలని ప్రతిపాదించారని వీటిలో 20 లక్షలమందికి ఉపాధికల్పించవచ్చని ఆయన అన్నారు. 1973-75 బడ్జెట్‌లో కేంద్రం ఇందుకోసం 40కోట్లు కేటాయించినట్టు ఆయన అన్నారు.

పంచాంగం

సోమవారం, మార్చి 18

స్వస్తిశ్రీ చాంద్రమాన ప్రమాది నామ సంవత్సర ఫాల్గుణ కృష్ణ దశమి ఉదయం గం. 7.41 నిముల వరకు. తదుపరి ఏకాదశి ఉత్తరాషాఢ దివా త్రయములు పూర్తి వర్జ్యం మధ్యాహ్నం గం. 1.11 నిముల నుండి గం. 2.00 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము కొత్త వ్యాపారము పొలం భవనము, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, గృహ వసతియందు మార్పులకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు క్రీడారంగ సంబంధ విషయములకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపార రంగం:- నెండి బంగారములు స్టాకులు, షేర్లు ధర హెచ్చును. మానెలు, మానెగింజలు ప్రతి, జనవరి యథాతథముగా నుండును.

అసిస్టెంట్ సర్జన్ల సభలు సాగని స్థితి

(1వ పేజీ తరువాయి)

వచ్చకు లాగానే గొంతు మరింత ఎక్కువ అయింది. ఈ పరిస్థితిలో అతను విధిలేక జూనియర్ డాక్టర్ల సంఘానాయకుడు డాక్టర్ శ్రీధర రెడ్డి మాటాడడానికి అవకాశం ఇవ్వవలసి వచ్చింది. సీనియర్లయిన సివిల్ సర్జన్లు సహకరించి ఉన్నట్టయితే తేలేదు. ఈ సమావేశం కొనసాగనిచ్చి యు డేవారు మరి శ్రీధరరెడ్డి అన్నారు. శ్రీధరరెడ్డి ప్రసంగం ముగిసిన తరువాత డాక్టర్ గోపాలకృష్ణ ప్రసంగించబోగా తిరిగి కేకలు, పారంభమైనాయి. "సభ ముగిసింది" "మాట నిడచి వెళ్ళండి" అన్న నినాదాలు పెద్ద పెట్టున వినవచ్చాయి. వీటిపై డాక్టర్ గోపాలకృష్ణ విధిలేక కన్వెన్షనను వాయిదా వేసినట్టు ప్రకటించారు.

ఆరోగ్యశాఖామంత్రి ఆర్థికశాఖామంత్రితో తమ కార్యాలయంలో కూర్చొని తిరిగి బయట్దేరుతున్న సమయంలో జూనియర్ డాక్టర్లు ముందు పరుగెత్తి గేట్లు మూసివేసారు. కొంతసేపు తరువాత ఆర్థిక శాఖామంత్రి కారును వెళ్ళనిచ్చారు కాని ఆరోగ్యశాఖామంత్రి కారుచుట్టూ ముట్టడి వేసారు. కారు దిగినచ్చి సమాధానమివ్వాలని ఆయనను కోరగా మర్యాదు వచ్చి మాట్లాడతానని చెప్పి తప్పించుకోజూచారు. కారును పెకాడ్ చేసే జూనియర్ డాక్టర్ల సంఖ్య పెరుగుతూ వచ్చింది. మరి కొందరువెళ్ళి అంతకు ముందే మూసివుంచిన గ్లేట్లకు అడ్డంగా వేలు పడుకున్నారు. పోలీసులు జోక్యం చేసుకోవడానికి పయత్నించారు. రెండువరాల మధ్య పెనుగులాట కొనసాగింది పది నిముషాల తర్వాత దేహమంతటా మచ్చే మటలతో ఉన్న ఆరోగ్యశాఖా మంత్రి సమాధానాలివ్వడానికై కారు దిగి వచ్చారు

మంత్రిగారి చుట్టూ రక్షకు నిలచి ఉన్న పోలీసులు తొలుత మధ్య నుండి వైదొలగాలని జూనియర్ డాక్టర్లు కోరారు. పోలీసులు పక్కకు వెళ్ళాలని మంత్రి కోరారు. పోలీసులు దూరంగా వెళ్ళి నిలబారు ప్రశ్నలు ప్రారంభమైనవి. 'డాక్టర్లు కసాయివారని మీరెందుకన్నారు?' అన్న తొలి ప్రశ్నకు మంత్రి సమాధానమివ్వకముందే "రాజకీయ నాయకులే కసాయివారు" అని నినాదాలు చేసారు

సమగ్ర విద్యావిధానం బిల్లు రచనకు నిపుణుల కమిటీ

మంత్రి ఎం.వి. కృష్ణారావు ప్రకటన

హైదరాబాద్, మార్చి 17 (పి.టి.ఐ.)

సమగ్ర విద్యాబిల్లుర చనకు మార్గదర్శక సూత్రాలను రూపొందించి, తగు సిఫార్సులు చేయడానికై ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసినదని విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు మొన్న చెప్పారు.

ప్రస్తుత విద్యావిధానంలో లోపాలను గమనించి, వాటిని తొలగించడానికి, సోవియట్ వ్యవస్థకు అనుగుణమైన విద్యావిధానాన్ని రూపొందించడానికి యీ కమిటీ సహకరిస్తుందని రాష్ట్రస్థాయి విద్యాసదస్సులు అధ్యక్షత వహించిన సందర్భంలో ఆయన చెప్పారు.

ప్రాథమిక దశలోనే 60 శాతం మంది దాకా విద్యాభ్యాసం మానివేయడం, పాఠశాలలో పోత్సాహకర వాతావరణం లేకపోవడం విద్యాసంస్థలను వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించడం ప్రవేశాలు ఇవ్వడానికి విరాళాలు వసూలు చేయడం, పరీక్షలలో కాపీలు చేయడం, వంటి లోపాలన్నిటిని నివారించే మార్గాలను యీ కమిటీ పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

యూరప్ రాజ్యాలపై నిక్సన్ నిశిత విమర్శ

చికాగో, మార్చి 17 (రాయిటర్)

అమెరికన్ అణ్వస్త్రాలతో ఒక వైపు రక్షణ పొందుతూ, మరోవైపు ఆర్థిక, రాజకీయ రంగాలలో అమెరికాతో పోటీకు తలపడే యూరప్ ఉమ్మడి మార్కెట్ రాజ్యాలతో చర్చలు జరిపి ప్రయోజనం లేదనీ, అందువల్ల వచ్చేనెల టోక్యో సందర్శించే కార్యక్రమాన్ని రద్దుకూడా చేసుకుంటున్నానని నిక్సన్ ఇక్కడ అన్నారు.

యూరప్ ఉమ్మడిమార్కెట్ రాజ్యాలను నిక్సన్ ఇటీవలి నెలలో ఇంత తీవ్రంగా ఎన్నడూ విమర్శించలేదు.

అమెరికాపట్ల అరాజ్యాలు శత్రుత్వ వైఖరికూడా పదర్శించే స్థాయికి విళ్ళామని ఆయన అన్నారు.

భద్రతకు సంబంధించిన విషయాలతో సహా ఆర్థిక, రాజకీయ రంగాలలో సహకరించడానికి, చర్చలు జరపడానికి ఆ రాజ్యాలు అంగీకరించేవరకూ సమావేశమయే పన కలేదని ఆయన ప్రకటించారు.

టాస్క్ ఫోర్స్ పర్యటన కార్యక్రమాన్ని రద్దులేసుకున్నట్టు పశ్చిమజర్మనీ ఛాన్సలర్ బ్రాండ్‌కు నిక్సన్ ఒక లేఖ వ్రాసారని ఆ తరువాత బాన్‌లో తెలిపారు.

వాటర్‌గేట్

వాటర్‌గేట్ కుంభకోణం విషయంలో వచ్చిన ఆరోపణలన్నీ పూర్తిగా అసత్యమైనవని నిరూపిస్తానని, అంతకన్న ఆ రాజీనామాలే ప్రస్తక్తిలేదని కూడా నిక్సన్ ఆ సందర్భంలో చెప్పారు

వంశీ ఆర్ట్ థియేటర్స్ పాటల పోటీ

హైదరాబాద్, మార్చి 17

స్వకీయ పంటపొలం వెంకటేశ్వరరావు సంస్మరణార్థం రాష్ట్రస్థాయిలో పంటసాల "పోలో" పాటల పోటీలు నిర్వహించాలని స్థానిక సాంస్కృతిక సంస్థ వంశీ ఆర్ట్ థియేటర్స్ నిర్ణయించింది. వివరాలకు 1-8-702/3, నల్లకుంట, హైదరాబాద్‌తో సంప్రదించగలరు.

బంగ్లాదేశ్, పోలిష్ విదేశాంగ మంత్రుల చర్చలు

ఢాకా, మార్చి 17 (పి.టి.ఐ.)

బంగ్లాదేశ్-పోలాండ్ మధ్య సంబంధాల అంతర్జాతీయ పరిస్థితి, ఉపఖండంలో నూతన పరిణామాలను గురించి ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు నిన్న రెండు గంటలసేపు చర్చించారు.

ఉభయ దేశాలమధ్య పరస్పర సహకారం పెంపొందుతున్నదనీ దాన్ని ఇంకా పటిష్టం చేయడం తమ అభిమతమనీ పోలిష్ విదేశాంగమంత్రి అర్సిజోవస్కీ ప్రకటించారు.

మమతా ఆర్ట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

సికిందరాబాద్, మార్చి 17

స్థానిక మమతా ఆర్ట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు:

శ్రీయుతులు మామిడి శ్రీనివాస్ (అధ్యక్షుడు), వి. యాదగిరి (ఉపాధ్యక్షుడు) ఎస్. హెచ్. నరసింహ (కార్యదర్శి), ఎల్. ఈశ్వరరావు (కోశాధికారి).

వైద్య చికిత్సకై ముజీబ్ రేపు మాస్కో పయనం

ఢాకా, మార్చి 17 (పి.టి.ఐ.)

వైద్యచికిత్సతోసంసోవియట్ యూనియన్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజీబుర్‌రహమాన్ మంగళవారంనాడు మాస్కో వెడతారని భావిస్తున్నారు.

ఆయనను మాస్కోకు తీసుకుపోవడానికి సోవియట్ పభుత్వం వైద్య బృందంతోసహా ప్రత్యేక విమానాన్ని పంపనున్నట్టు బి.ఎస్.ఎస్. వార్తా సంస్థ ప్రకటించినది.

చైనా విధానాలపై పోలెండ్ విదేశాంగ మంత్రి విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 17 (పి.టి.ఐ.)

యూరప్‌సమిష్టి భద్రత, అసియాసమిష్టి భద్రత విషయంలో చైనా పెంచి "అధివృద్ధి నిరోధక"మని పనుతం మనదేశంలో పర్యటిస్తున్న పోలిష్ విదేశాంగ మంత్రి స్టెఫాన్ ఓర్జ్సోవిస్కి విమర్శించారు.

దేశంలో జరుగుతున్న పర్యటన ముగించుకొని, స్వదేశానికి తిరిగి వెళ్ళేముందు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాటాడుతూ ఆయన అలా అన్నారు. యూరప్‌దేశాలు సామరస్యానికి కృషిచేస్తుండగా చైనా దానిని వ్యతిరేకిస్తున్నదని, పైగా యూరప్ దేశాల మధ్య ఉన్న దేశాలను రెచ్చగొడుతున్నదని ఆసియా సమిష్టి భద్రత యత్నాలను కూడా నమ్ము చేయడమే చైనా విధానంగా కానవస్తున్నదని ఆయన విమర్శించారు.

రష్యా, పోలాండ్, చెకోస్లవేకియా, తూర్పు జర్మనీ, దేశాలు పశ్చిమ జర్మనీతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయని రెండవ ప్రపంచయుద్ధ అనంతర పరిస్థితులను గుర్తించాయని అయితే చైనా మాత్రం ఇంకా యీ యదార్థపరిస్థితిని గుర్తించడం లేదని ఆయన అన్నారు.

నగరంలో నేడు

హైదరాబాదు, బాగ్‌లింగంపల్లిలో గల బృందావన్‌లో సాయంత్రం 7 గంటలకు జెంగుహూడుకు చెందిన హరిదేవుడు వేదవ్యాస దాసు తన్నడంలో హరికథా కాలక్షేపం చేస్తారు.

శశాంక మృతిపట్ల 'జ్యోతిర్మయి' సంతాపం

వనపర్తి మార్చి 17

మహబూబ్ నగరంజిల్లా సాహిత్య సాంస్కృతిక సమితి "జ్యోతిర్మయి" కార్యవర్గం డా॥ ఎస్. వి. రామారావు అధ్యక్షతన సమావేశమై ప్రముఖ కవి శశాంక అకాల అస్తమయం పట్ల గాఢసంతాపాన్ని ప్రకటించింది

"అంతకవులుగా ప్రసిద్ధికెక్కిన పింగళి పార్వతీశ్వర కవులలో ఓలేటి పార్వతీశం గారి కుమారుడైన శ్రీ సుబ్బారావు 'శశాంక' అను కలం పేరుతో తమ తండ్రి పేరుకీర్తి తెలుగునాట లోకానికి తెలిగడించారు. నయాజమానా, రాగవల్లరి, స్వరఝరి కావ్యాలేకాక పెక్కు రేడియో రూపకాలు, పాటలు రచించి తెలుగు సాహితీ లోకానికి సుపరిచితులైనారు. శశాంక వంటి సహృదయ సాహితీ పరులు బాలఅరుదు అయిన లోటు తీరేదికాదు" అని డా॥ ఎస్. వి. రామారావు పేర్కొన్నారు. శశాంక కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని ప్రకటిస్తూ కార్యవర్గ సభ్యులు తీర్మానం కావించారు.

విద్యుచ్ఛక్తి సరఫరాలో లోపాలపై విమర్శ

హైదరాబాద్, మార్చి 17

విద్యుచ్ఛక్తి కొరతను తొలగించడానికి అనేక చర్యలు తీసుకున్నట్టు ప్రభుత్వం పక్క ప్రకటనలు చేయడం తప్ప వాస్తవానికి విద్యుచ్ఛక్తి సరఫరా వేళ తగ్గింపు వల్ల తెలంగాణ జిల్లాల రైతాంగం తీవ్ర యాతనకు గురియవుతున్నారని తెలంగాణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు శ్రీ వి. సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వెంటనే విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితిని మెరుగు పరచనట్లయితే మహబూబ్‌నగర్‌లో తెలంగాణ రైతు మహాసభను త్వరలోనే ఏర్పాటుచేసి లక్ష్యం సిద్ధించేదాకా పోరాటం సాగించడానికి పూనుకోగలవని ఆయన హెచ్చరించారు.

పుస్తక వ్యాపారస్తులకు, విద్యార్థులకు, శుభవార్త!

"లక్ష్మీ వేంకటేశ్వర పబ్లికేషన్సు"

అను పేరుతో 18-8-74రోజున రా॥ తి॥ 8-40ని॥లకు హైదరాబాదు, సిదంబర్ బజార్‌లో పారంభింప బడుచున్న బుక్‌షాపునకు ఒకసారి విచ్చేసి తమకు కావలసిన పుస్తకములు భారీగా అర్థర్డు యివ్వగోరుచున్నాము. ఇట్లు

పబ్బా రంగయ్య

(H.A.)

స్పెషల్ ఆఫీసరు కార్యాలయము
మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు
(పశువుల శాలల విభాగం)

ప్రకటన

విషయం:- మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు-హైదరాబాదు పశువధశాల 1-4-74 నుండి 31-3-1975 వరకు గడువు సైకిల్ స్టాండులు మరియు స్కాలేజీలకు.

1974-75 సంవత్సరానికి 1-4-1974వ తేదీ నుండి 31-3-1975 తేదివరకు. మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు పశువధశాలం నుండి సైకిల్ స్టాండులు స్కాలేజీల వగైరాలను సేకరించు హక్కును పొందుటకు చెందర్లు కోరబడుతున్నవి. చెందరు మెడికల్ ఆఫీసరు ఆఫ్ హెల్త్, డాబుల్‌పూరి కార్యాలయమునకు 28-8-1974వ తేదీ సాయంత్రం 4.00గంటలోగా దేరవలయును.

చెందరమెంటు పత్రికలమీద కేవలంగా పేర్కొన్న ధరావతు పైకం డిపాజిట్‌కు చెల్లింపు, చలానాను పంపాలి ధరావతుపైకాన్ని మున్సిపల్ ట్రెజరీ, డాబుల్‌పూరి వద్ద చెల్లించి చెందర్లను కార్యాలయం వారికే సరఫరా చేయబడిన నిర్ణీత ఫారాలలో పంపాలి వీనిని రు 3/-లకు జిరాక్స్ పొందవచ్చును. చెందరుపాలాలను ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్, పబ్లిక్ హెల్త్ వారి కార్యాలయము నుండి పనిదినాలలో కార్యాలయపు వేళలో పొందవచ్చును.

చెందరు మెడికల్ ఆఫీసరు ఆఫ్ హెల్త్‌కే 28-8-1974వ తేదీన చెందరుదార్ల సమక్షంలో సాయంత్రం 4.00 గంటల తరువాత తెరవబడును. ఇతర వివరాలకు మరియు వివరములకు పశు వైద్యశాల మెడికల్ ఆఫీసరును సంప్రదించవచ్చును.

వరుస నెం.	వివరములు	ధరావతు పైకం
	(i) పశు వధశాలలు	
1.	రామంతపురము మరియు అంబర్‌పేట గోవధశాలలు	20,000-00
2.	అంబర్ పేట గొర్రెల వధశాలలు	4,000-00
3.	గోలిపురా గొర్రెల వధశాలలు, సైకిల్ స్టాండుతో సహా	4,000-00
4.	కైగూడ గొర్రె వధశాలలు	10,000-00
5.	న్యూ బోయిగూడ గో మరియు గొర్రెల వధశాలలు	5,000-00
	(ii) సైకిల్ స్టాండు	
1.	అంబర్ పేట గో మరియు గొర్రెల వధశాలలు.	200-00
2.	కైగూడ గొర్రెల వధశాలలు	200-00
3.	రామంతపురం గోవధశాలలు	100-00
4.	న్యూ బోయిగూడ పశువధశాలలు	150-00
	(iii) స్కాలేజీస్	
5.	స్కాలేజీస్, కైగూడ పశువధశాలలు	300-00

మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్[redacted]

సూర్యలక్ష్మి కాటన్ మిల్స్ లిమిటెడ్

ప్రకటన

దిగువ తెల్పిన ప్రత్యేక వ్యవహారాన్ని అరుదు సిమిత్రం సూర్యలక్ష్మి కాటన్ మిల్స్ లిమిటెడ్ సభ్యుల అసాధారణ నిర్వహణార్థ సమావేశము 10-4-74 బుధవారం ఉదయం 10-30 గంటలకు సికింద్రాబాద్, 77, మహాత్మాగాంధీ రోడ్‌లోని తంపేనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో జరుపబడునప్పుడు అందు మూలమున తెల్పబడినది.

పరిశీలించి ఆమోదించినట్లయితే యీదిగువ ప్రత్యేక తీర్మానమును ఆమోదించుట:-

మదింపు గడువు తేదీల నుండి పన్నెండు సంవత్సరాల తర్వాత అనుక్రమే 16 సంవత్సరాల లోపు ఖాతాలు ముందే వున్నట్టివి లేదా మదింపునకు వచ్చిన్నట్టి జాబితా దిగువ తెల్పిన 9 స్కేళ్ళ రేటీలులో క్యుములేటివ్ ప్రెఫరెన్సు మదింపు బాటాల తీర్మానించడమైనది.

బాటాల సంఖ్య ఒక్కొక్కటి రు. 10/-	మదింపు గడువు తేది
19,642	14-8-1978
160	28-11-1978
29,840	10-1-1974
31,300	3-6-1977
80,942	

మూల ధనం మదింపు రిజర్వు ఎకౌంటుకు డివిడెండు క్రెడిట్ చేయుటకు మరో విధంగా లభించనటి లాభముల నుండి అందనా ప్రేకములు మార్పు చేయుటలో మదింపునకు అడ్డ లాలాన్ని పొందగలదదిందని కూడా తీర్మానించ నైనది.

మదింపు కాలంలో జారవలసిన ప్రేకం క్యాపిటల్ రిజర్వు ఎకౌంటులో తక్కువ అయ్యే మొత్తము, తక్కువ అయ్యే అంతకు విస్తరణ చేయుటకు కొత్తగా బాటాలు యిచ్చే పద్ధతి నుండి తక్కువను భర్తీ చేయబడునని కూడా తీర్మానించ నైనది.

వివరణాత్మకమైన గమనికలో:-

1973, 1974 1977 సంవత్సరాలలో మదింపు తగ్గినను, తగుచున్నను ఆయా లేదీల నుండి పన్నెండు సంవత్సరాల గడువుకు పెగా విస్తరించుటకు 9.5% రిడీమబుల్‌కుమ్ లేదిన్ ప్రిఫరెన్సు క్యాపిటల్‌కు ప్రస్తుతం వున్న పది సంవత్సరాల మదింపు గడువును అనుబంధించబడ్డ ప్రస్తుతం వున్నట్టి విస్తరణ పథకం ఖరీదున్న ఎదుర్కొనుటకు 30 లక్షల రూపాయిల ఋణమును కొన్ని నియమ నిబంధనల పకారం ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకాదు మంజూరీ చేశాడు. కాబట్టి విడిగా సమావేశంలో ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించుట ద్వారా బాటాదార్ల తరగతికి కావలసిన బాటాల మంజూరుకు అనుబంధించిన హక్కులను కంపెనీల 1956 చట్టం 106వ సెక్షన్ ప్రకారం ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిచే కోరబడిన ప్రకారం మదింపు గడువు విస్తరణ అవసరమని డైరెక్టర్ల బోర్డు నిశ్చయించింది.

పైన పేర్కొన్నట్టి తీర్మానాన్ని ఆమోదించుటకుగాను 29-1-74 తేదీన అసాధారణ సర్వసభ్య సమావేశం జరుపబడింది అయితే కంపెనీ అధికభాగం బాటాదారు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కోరికదానికి విరుద్ధంగా వున్నది.

బోర్డు అనుమతిన

సికిందరాబాద్-500003
తేది 16-3-1974

పి పూర్ణచంద్రరావు
సెక్రటరీ అండ్ ఫ్యాక్టరీ మేనేజర్

గమనిక:-

